

# శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం

## తెలుగు అధ్యయన శాఖ

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని తెలుగు అధ్యయన శాఖ భాషా సాహిత్యాలకు పట్టుగొమ్మ. తెలుగు భాషా సాహిత్యాల పరిణామ వికాసాలను విద్యార్థినులు గ్రహించేలా చేయటం; సాహిత్య ప్రక్రియలు ధోరణుల పట్ల అవగాహన కల్పించటం, విద్యార్థినులలో సాహిత్యం పట్ల అభిరుచిని పెంపొందింపచేయడం, పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయ, అధ్యాపక వృత్తులు వంటి వివిధ ఉద్యోగ అవకాశాలకు తర్ఫీదునివ్వడం; అనువాద రంగంలో, పత్రికా రంగంలోనూ ఉన్న ఉద్యోగ అవకాశాలను విద్యార్థినులకు పరిచయం చేయడం ఉద్దేశంగా శాఖ పని చేస్తూ ఉంది. ప్రాచీన, ఆధునిక కవిత్వాలు; ఆధునిక భాషా శాస్త్రం, భాషా నిర్మాణం; వ్యాకరణం, ఛందస్సు, అలంకారాలు; తెలుగు సాహిత్య చరిత్ర, సాహిత్య విమర్శ; ఆధునిక సాహిత్య వచన ప్రక్రియలు; సంస్కృత సాహిత్య చరిత్ర; జానపద సాహిత్యం, అనువాదం, జర్నలిజం, భాష-నవీకరణ మొదలైన అంశాలు ఎం.ఏ తెలుగులో విద్యార్థినులు అధ్యయనం చేస్తున్నారు. వీటితో పాటు పరిశోధనాంశంపై ఒక రీసర్చ్ ప్రాజెక్టుకు కూడా కృషి చేస్తారు. తెలుగు భాష సాహిత్యాల పట్ల సంపూర్ణ అవగాహన కల్పించడంతో పాటు వివిధ పోటీ పరీక్షలకు (యుజిసి-నెట్, ఏపిపియస్‌సి, యుపియస్‌సి) అనుగుణంగా సిలబస్ ఎప్పటికప్పుడు మార్పులు సంతరించుకొంటూ ఉంటుంది.

తెలుగు అధ్యయనశాఖ ఆరంభం నుంచి ఉన్నత అర్హతలు కల్గిన అధ్యాపకుల నేతృత్వంలో బోధన, పరిశోధన సాగుతూ ఉంది. విశ్వవిద్యాలయంలోనే ఆంధ్రప్రదేశ్ నుంచి మూడు ఉత్తమ పురస్కారాలను అందుకొన్న ఘనత ఉంది. శాఖాధ్యక్షులు ఆచార్య కొలకలూరి మధుజ్యోతి ఇరవైతొమ్మిది సంవత్సరాలుగా శాఖలో కొనసాగుతున్నారు. ప్రాచీన ఆధునిక సాహిత్యాలు, సాహిత్య విమర్శలో ప్రముఖులు. డా॥ వై. సుభాషిణి పదిహేనేళ్ళ బోధనానుభవంతో అన్నమయ్య సాహిత్యం, జానపద సాహిత్యం పట్ల ప్రావీణ్యమున్నవారు. డా॥ డి. యువశ్రీ పంతొమ్మిది సంవత్సరాల బోధనానుభవంతో ప్రాచీన సాహిత్యం, పద సాహిత్యం పట్ల పట్టు ఉన్నటువంటివారు. ప్రాంతీయంగానూ, ఉభయ తెలుగు రాష్ట్రాలలోనూ గుర్తింపు పొందిన అధ్యాపకులు ఉండటం ఈ శాఖ గర్వించదగ్గ విషయం. విద్యార్థినులు పాఠ్యాంశాలతో పాటు అనేక క్రీడా, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలలో పాలుపంచుకొంటున్నారు.


శాఖలో నిరంతరం జరిగే ధర్మనిధి ఉపన్యాసాలు, జాతీయ సదస్సులు, అంతర్జాతీయ సదస్సులు, సాహితీ సమితి ఉపన్యాసాలు, పరిశ్రమలు - సంబంధాలు వంటి కార్యక్రమాలు విద్యార్థినులకు ఉపయోగకరంగా నిలుస్తున్నాయి. విదేశీ ప్రముఖులతో ఉపన్యాస కార్యక్రమాలు నూతనోత్తేజాన్ని కలిగిస్తున్నాయి. 2021లో జరిగిన అంతర్జాల అంతర్జాతీయ సదస్సుకు ముప్పైనాలుగు మంది విదేశీ ప్రతినిధులు హాజరు కావటం విశ్వవిద్యాలయ చరిత్రలోనే మొదటిసారి అని అధికారులు కొనియాడటం శాఖకు గర్వకారణం. కేంద్రసాహిత్య అకాడెమీ, ఢిల్లీ; సి.ఐ.ఐ.ఎల్. మైసూరు, టి.టి.డి. తిరుపతి, తెలుగు అకాడెమీ - హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ, అమరావతి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి హైదరాబాద్ & అమరావతి ల సంయుక్త నిర్వహణలో తెలుగు శాఖలో సాహిత్య కార్యక్రమాలు జరుగుతున్నాయి. 5,000 పుస్తకాలు కలిగిన గ్రంథాలయం తెలుగు అధ్యయన శాఖ సొంతం. శాఖ గ్రంథాలయమే కాక విశ్వవిద్యాలయ ప్రధాన గ్రంథాలయంలో దాదాపు 9,000 పుస్తకాలు తెలుగు విద్యార్థినుల ఉపయోగార్థం అందుబాటులో ఉన్నాయి. ప్రముఖ రచయితలు, విమర్శకులు శాఖను సందర్శించడం విద్యార్థినులకు అదనపు జ్ఞాన మార్గం.

విద్యార్థినుల ప్రతిభకు గుర్తింపుగా ఈనాడు బంగారు పతకం, త్రిపురనేని వేంకటేశ్వరరావు బంగారు పతకం, శ్రీమతి ఎమ్.పి పద్మావతి వాచస్పతి బంగారు పతకం, తాళ్ళపాక తిమ్మక్క బంగారు పతకం ప్రతియేటా ప్రదానం చేయబడుతున్నాయి. అంతేకాక ప్రతిభ కనబరచిన విద్యార్థినులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 20,000/- నగదు, లాప్‌టాప్, ప్రతిభాపురస్కారం ఇచ్చి సత్కరిస్తుంది. శాఖలోని అధ్యాపకులంతా విద్యార్థినుల కష్టసుఖాలను, యోగక్షేమాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వారికి తగిన సూచనలు సలహాలను అందిస్తుంటారు. ఎమ్.ఏ. తెలుగు చదివిన విద్యార్థినులకు విభిన్న ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ కళాశాలల్లోనూ, పాఠశాలల్లోనూ, వివిధ విశ్వవిద్యాలయాలల్లోనూ, ఆకాశవాణి వంటి కేంద్రాలలోను, గ్రామ, వార్డు సచివాలయల్లోనూ, గ్రామ, వార్డు వాలంటీర్లుగా, పత్రికారంగాల్లోనూ, శ్రీసిటి వంటి ప్రైవేట్ సంస్థలోనూ అవకాశాలు మెండుగా ఉన్నాయి. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ పూర్వ విద్యార్థినులు పలువురు పాఠశాల, కళాశాలలే కాక విశ్వవిద్యాలయ స్థాయిలో బోధానా రంగంలో ఉంటూ విశిష్ట సేవలు అందిస్తున్నారు.










## Dept. of Telugu Studies
## Sri Padmavati Mahila Visvavidyalayam
## Tirupati-2

# Admissions 2022

| | | |
|---|---|---|
| Date of Commencement of online Registration & Submission of Applications | : | 22.06.2022 |
| Last date for submitting the online application without late fee | : | 20.07.2022 |
| Last date with a late fee of Rs. 500/- | : | 25.07.2022 |
| Last date with a late fee of Rs. 1000/- | : | 29.07.2022 |
| Commencement of Entrance Tests Tentatively from | : | 17.08.2022 |



